Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 31] AMARAVATI, MONDAY, 25th MARCH, 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 25th September, 2023.

## L. A. Bill No. 31 of 2023

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH STATE ROAD TRANSPORT CORPORATION (ABSORPTION OF EMPLOYEES INTO GOVERNMENT SERVICE) ACT, 2019.

Be it enacted by the legislature of the State of Andhra Pradesh in the Seventy - fourth Year of Republic of India as follows,-

1. (1) This Act may be called the Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government Service (Amendment) Act, 2023. Short title, extent and commencement.

(2) It shall be deemed to have come into force with effect on and from the 27th December, 2019.

2. In the Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government Service) Act, 2019, the following provisos shall be added to section 5. Amendment of section 5. Act No.36 of 2019.

"Provided that the APSRTC Employees' (Service) Regulations, 1964, APSRTC Employees' (Conduct) Regulations, 1963 and APSRTC Employees' (CC&A) Regulations, 1967 shall continue to govern the Service conditions of the employees of Andhra Pradesh Public Transport Department (APPTD) until further rules consequent to the absorption are framed by the Government under Sections 4 and 5 of the Act 36 of 2019.

Provided further that no disciplinary proceedings shall be deemed to be invalidated solely on the grounds of the initiation of the said proceedings by the respective appointing authorities/disciplinary authorities as notified under the APSRTC Regulations previously applicable to the said employees absorbed into Government service, Public Transport Department.".

Repeal of Ordinance No. 4 of 2023.

3. (1) the Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government Service) (Amendment) Ordinance, 2023 is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government of Andhra Pradesh absorbed the employees of APSRTC into Government Service, w.e.f. 01.01.2020, by creating "Public Transport Department" as Head of the Department under the administrative control of T,R&B Department in accordance with the provisions of "the Andhra Pradesh State Road Transport Corporation (Absorption of employees into Government Service) Act, 2019 (Act No.36 of 2019)" Published in AP Gazette Notification (Part-1 Extraordinary), No.2, G.837 of TR & B (TR.II) Dept., dated 01.01.2020.

In terms of Section 4 of the said Act, save as otherwise provided for the Government, by notification specially applicable to absorbed employees of APSRTC, all rules made by or under any law for the time being in force applicable to the State Government employees shall be applicable to the employees of APSRTC absorbed into Government service by virtue of this Act.

In terms of section 5 of the said Act, it shall be competent for the Government to frame such rules to regulate the service conditions of absorbed employees of APSRTC and the same shall bind on the absorbed employees.

In terms of the above provisions, the Service rules for AP Public Transport Department (APPTD) were notified by the Government, vide G.O. Ms.No. 12 to 25 of TR&B Department dated: 24.05.2021, applicable to the State and Subordinate Services employees. But, no separate Conduct rules and CCA rules were notified by the Government for AP Public Transport Department (APPTD) employees.

Therefore, the AP Public Transport Department (APPTD) continued to initiate disciplinary proceedings , by the respective disciplinary authorities/appointing authorities, as applicable under the predecessor APSRTC CCA Regulations and Conduct Regulations.

In the said Subordinate Service rules communicated by the Government, the Regional Manager was notified as the appointing authority to the subordinate services employees for whom the unit of appointment is Region/District; whereas, Depot Manager and other equivalent Officers are appointing authorities as per APSRTC Regulations.

On account of the above stated in Congruence resulting from the designation of Regional Manager as the appointing authority, several legal complications are created and a number of Writ Petitions have been filed in the Hon'ble High Court of Andhra Pradesh contesting the disciplinary proceedings initiated in APPTD in accordance with predecessor APSRTC CCA Regulations and Conduct Regulations, in the aftermath of Service rules notified on 24.05.2021.

In view of the above said circumstances, there was a need to amend Section 5 the Act No.36 of 2019, so as to

a) ensure continuity and functioning of APPTD in accordance with the predecessor regime,

b) sustain the disciplinary proceedings which have been initiated against delinquent employees of PTD as per APSRTC Conduct and CCA Regulations,

c) Ensure that there is no vacuum in relation to the conduct of disciplinary proceedings,

d) Remove legal complications arising from the notification of Regional Manager as the appointing authority issued in the year 2021, which has not been brought into effect for the purpose of recruitment, post 2021 and

e) Provide for future course of action in accordance therewith.

The Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government Service) (Amendment) Ordinance, 2023 added the following provisions in Section 5 in the Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government Service) Act, 2019,

"Provided that the APSRTC Employees' (Service) Regulations, 1964, APSRTC Employees' (Conduct) Regulations, 1963 and APSRTC Employees, (CC&A) Regulations, 1967 shall continue to govern the Service conditions of the employees of Andhra Pradesh Public Transport Department (APPTD) until further rules consequent to the absorption are framed by the Government under Sections 4 and 5 of the Act 36 of 2019.

Provided further that no disciplinary proceedings shall be deemed to be invalidated solely oh the grounds of the initiation of the said proceedings by the respective appointing authorities/disciplinary authorities as notified under the APSRTC Regulations previously applicable to the said employees absorbed into Government service, Public Transport Department.".

As the Legislature of the State was then not in Session and having been prorogued and it has been decided to give effect to the above provisions immediately, the Governor has promulgated the Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government Service) (Amendment) Ordinance, 2023 on 23rd June, 2023 and the same has been published in Telugu and English in Part IV-B, extraordinary of the Andhra Pradesh Gazette, dated.26th June, 2023 (A.P. Ordinance No.4-of 2023) for amending the Section 5 of the Andhra Pradesh State Road Transport Corporation (Absorption of employees into Government Service) Act, 2019 (Act No.36 of 2019).

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**PINIPE VISWARUP,**
*Minister for Transport*

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh State Road Transport Corporation (Absorption of Employees into Government Service) Amendment Bill, 2023, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**PINIPE VISWARUP**,
*Minister for Transport*

**Dr. P.P.K. RAMACHARYULU,**
Secretary General to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2023, సెప్టెంబరు నెల, 25వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 31 వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులోనికి చేర్చుకొనుటకు) చట్టము, 2019ని ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులోనికి చేర్చుకొనుటకు) (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును. — సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది, 2019, డిసెంబర్ 27న మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులోనికి చేర్చుకొనుటకు) చట్టము, 2019లోని 5వ పరిచ్ఛేదమునకు ఈ క్రింది వినాయింపులను చేర్చవలెను. — 5వ పరిచ్ఛేదమునకు సవరణ. 2019లోని 36వ చట్టము.

"అయితే, చేర్చుకొనిన పర్యవసానంగా, 2019లోని 36వ చట్టములో గల 4 మరియు 5 పరిచ్ఛేదముల క్రింద ప్రభుత్వము తదుపరి నియమములను రూపొందించునంత వరకు ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా శాఖ (ఎపిపిటిడి) యొక్క ఉద్యోగుల సేవా నిబంధనలు, ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగుల (సర్వీసు) నిబంధనలు, 1964, ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగుల (ప్రవర్తన) నిబంధనలు, 1963 మరియు ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగుల (సిసి&ఎ) నిబంధనలు, 1967ల పాలనలో ఉండుట కొనసాగవలెను.

అంతేకాకుండా, ప్రభుత్వ సర్వీసులోనికి చేర్చుకోబడిన సదరు ఉద్యోగులకు వర్తించే పూర్వపు ఎపిఎస్ఆర్‌టిసి నిబంధనల క్రింద అధిసూచించిన విధంగా, ప్రజా రవాణా శాఖ యొక్క ఆయా నియామక ప్రాధికారులు/క్రమశిక్షణా చర్యలు చేపట్టే ప్రాధికారులు కేవలము సదరు చర్యలను ప్రారంభించారనే కారణాలపై, క్రమశిక్షణా చర్యలు శాసనమాన్యత లేనివిగా భావించబడరాదు.".

3. (1) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులోనికి చేర్చుకొనుటకు) (సవరణ) అధ్యాదేశము, 2023 ఇందుమూలముగా రద్దు చేయబడినది. — 2023లోని 4వ అధ్యాదేశము రద్దు.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టం క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులోనికి చేర్చుకొనుటకు) చట్టము, 2019 (2019లోని 36వ చట్టము)"లోని నిబంధనలను అనుసరించి టి.ఆర్&బి శాఖ పరిపాలన నియంత్రణ క్రింద శాఖాధిపతిగా "ప్రజా రవాణా శాఖ"ను ఏర్పాటు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగులను 01-01-2020వ తేదీ నుండి ప్రభుత్వ సర్వీసులోనికి చేర్చుకొనుటకు, 01-01-2020వ తేదీ గల టిఆర్&బి (టిఆర్-II)శాఖ యొక్క జి.837ను ఎపి గెజెట్ నోటిఫికేషన్ నెం.2 (భాగము-I అసాధారణ)లో ప్రచురించినది.

సదరు చట్టములోని 4వ పరిచ్ఛేదమునకు అనుగుణంగా, చేర్చుకోబడిన ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగులకు ప్రత్యేకముగా వర్తించే వాటిని అధిసూచన ద్వారా ప్రభుత్వము ఇతర విధముగా నిబంధించిననే తప్ప, తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము ద్వారా లేదా దాని క్రింద చేయబడి, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించదగు అన్ని నియమములు ఈ చట్టము ద్వారా ప్రభుత్వ సర్వీసులోనికి చేర్చుకోబడిన ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగులకు వర్తించవలసి ఉన్నది.

సదరు చట్టములోని 5వ పరిచ్ఛేదమునకు అనుగుణంగా, చేర్చుకోబడిన ఎపిఎస్ఆర్‌టిసి ఉద్యోగుల యొక్క సర్వీసు షరతులను క్రమబద్ధం చేయుటకు, అట్టి నియమాలను రూపొందించుటకు ప్రభుత్వము సమర్థత కలిగి ఉన్నది.

పై నిబంధనలకు అనుగుణముగా, రాష్ట్ర మరియు సబార్డినేట్ సర్వీసుల ఉద్యోగులకు వర్తించదగు సర్వీసు నియమాలను 24-05-2021వ తేదీ గల టిఆర్&బి శాఖ యొక్క జి.ఓ.ఎంఎస్.నెం.లు 12 నుండి 25 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా శాఖ (ఎపిపిటిడి) కోసం ప్రభుత్వం అధిసూచించడం జరిగింది. అయితే, ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా శాఖ (ఎపిపిటిడి) ఉద్యోగుల కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రత్యేకమైన ప్రవర్తనా నియమావళిని మరియు సిసిఎ నియమాలను అధిసూచించలేదు.

అందువలన, ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా శాఖ (ఎపిపిటిడి), పూర్వపు ఎపిఎస్ఆర్‌టిసి సిసిఎ నియమములు మరియు ప్రవర్తనా నియమముల క్రింద వర్తించే విధంగా ఆయా క్రమశిక్షణా ప్రాధికారులు/నియామక ప్రాధికారులచే క్రమశిక్షణా చర్యలను చేపట్టడం కొనసాగుతున్నది.

ఎపిఎస్ఆర్‌టిసి నిబంధనల ప్రకారం, ప్రభుత్వం తెలిపిన సదరు సబార్డినేట్ సర్వీసు నియమాలలో నియామక యూనిట్ ప్రాంతం/జిల్లాగా ఉన్న సబార్డినేట్ సర్వీసుల ఉద్యోగులకు నియామక అధికారిగా ప్రాంతీయ మేనేజర్ ఉండగా, డిపో మేనేజర్ మరియు ఇతర సమాన అధికారులను నియామక ప్రాధికారులుగా అధిసూచించడమైనది.

పైన తెలిపినట్లుగా, ప్రాంతీయ మేనేజర్‌కు నియామక ప్రాధికారిగా హోదా కల్పించబడిన ఫలితం కారణముగా 24-05-2021న సర్వీసు నియమాలను అధిసూచించిన అనంతరం, పూర్వపు ఎపిఎస్‌ఆర్‌టిసి సిసిఏ నియమములు మరియు ప్రవర్తనా నియమములకు అనుగుణంగా ఎపిపిటిడిలో చేపట్టిన క్రమశిక్షణా చర్యలను సవాలు చేస్తూ అనేక న్యాయపరమైన చిక్కులు ఏర్పడి, గౌరవ ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానములో అసంఖ్యాకముగా రిట్ పిటిషన్లు దాఖలు చేయబడినవి.

పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, 2019లోని 36వ చట్టపు 5వ పరిచ్ఛేదమును సవరించవలసిన అవసరమున్నది.

(ఎ) పూర్వపు పరిపాలనా పద్ధతి ప్రకారంగా ఎపిపిటిడి కొనసాగింపు మరియు నిర్వహణ ఉండవలెను,

(బి) ఎపిఎస్‌ఆర్‌టిసి ప్రవర్తన మరియు సిసిఏ నిబంధనల ప్రకారం, పిటిడిలోని అపరాధులైన ఉద్యోగులపై ప్రారంభించిన క్రమశిక్షణా చర్యలను కొనసాగించుట,

(సి) క్రమశిక్షణ చర్యల నిర్వహణకు సంబంధించి శూన్యత లేకుండా చూడవలెను,

(డి) 2021వ సంవత్సరములో నియామక ప్రాధికారిగా ప్రాంతీయ మేనేజర్‌ను సూచిస్తూ 2021లో జారీచేసిన అధిసూచన నుండి ఉత్పన్నమవుతున్న న్యాయపరమైన చిక్కులను తొలగించుట,

(ఇ) దాని ననుసరించి, భవిష్యత్ కార్యాచరణను నిబంధించుట.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులోనికి చేర్చుకొనుట) (సవరణ) అధ్యాదేశము, 2023ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులోనికి చేర్చుకొనుట) చట్టము, 2019లోని 5వ పరిచ్ఛేదములోని ఈ క్రింది నిబంధనలను చేర్చడమైనది.

"అయితే, చేర్చుకొనిన పర్యవసానంగా, 2019లోని 36వ చట్టములో గల 4 మరియు 5 పరిచ్ఛేదముల క్రింద ప్రభుత్వము తదుపరి నియమములను రూపొందించునంత వరకు ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా శాఖ (ఎపిపిటిడి) యొక్క ఉద్యోగుల సేవా నిబంధనలు, ఎపిఎస్‌ఆర్‌టిసి ఉద్యోగుల (సర్వీసు) నిబంధనలు, 1964, ఎపిఎస్‌ఆర్‌టిసి ఉద్యోగుల (ప్రవర్తన) నిబంధనలు, 1963 మరియు ఎపిఎస్‌ఆర్‌టిసి ఉద్యోగుల (సిసి&ఎ) నిబంధనలు, 1967ల పాలనలో ఉండుట కొనసాగవలెను.

అంతేకాకుండా, ప్రభుత్వ సర్వీసులోనికి చేర్చుకోబడిన సదరు ఉద్యోగులకు వర్తించే పూర్వపు ఎపిఎస్‌ఆర్‌టిసి నిబంధనల క్రింద అధిసూచించిన విధంగా, ప్రజా రవాణా శాఖ యొక్క ఆయా నియామక ప్రాధికారులు/క్రమశిక్షణా చర్యలు చేపట్టే ప్రాధికారులు కేవలము సదరు చర్యలను ప్రారంభించారనే కారణాలపై, క్రమశిక్షణా చర్యలు శాసనమాన్యత లేనివిగా భావించబడరాదు.".

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి సమావేశములో లేనందున మరియు పై నిబంధనలను వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందున, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులోనికి చేర్చుకొనుటకు) (సవరణ) చట్టము, 2019 (2019లోని 36వ చట్టము)లోని 5వ పరిచ్ఛేదమును సవరించుట కొరకు గవర్నరు 23 జూన్, 2023వ తేదీన జారీ చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులోనికి చేర్చుకొనుటకు) (సవరణ) అధ్యాదేశము, 2023 (2023లోని 4వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము) 26 జూన్, 2023వ తేదీన ఆంధ్రప్రదేశ్ అసాధారణ, గెజెట్, భాగము IV-బి నందు తెలుగు మరియు ఇంగ్లీషులలో ప్రచురించబడినది.

పై నిర్ణయమును అమలుపరచుటకు సదరు అధ్యాదేశము స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టుటకు ఉద్దేశించినది.

పినిపే విశ్వరూప్,
రవాణా శాఖ మంత్రి.

**<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులోనికి చేర్చుకొనుటకు) (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

పినిపే విశ్వరూప్,
రవాణా శాఖ మంత్రి.

డా. పి.పి.కె. రామాచార్యులు,
ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర శాసన మండలి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.